సుందరయ్య ఆశయ సాధనకు

**పునరంకితమవుదాం**

- సుందరయ్య స్ఫూర్తితో వర్గ, సామాజిక ఉద్యమాలను బలోపేతం చేద్దాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య
- మంచికంటి భవన్‌లో సుందరయ్య 38వ వర్ధంతి సభ
- సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి

2

keratam.in www.digital.keratam.in

కెరటం

శనివారం, 20 మే 2023 పేజీలు 08



# మార్పు మొదలైంది..

- కార్పొరేట్, మతోన్మాద బిజెపికే 2024 చివరి ఎన్నికలు
- మత రాజకీయాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారు
- కర్నాటక ఫలితాలు మార్పుకు సంకేతం
- కేసిఆర్ తీరులో మార్పు రావాలి
- జూన్ 4న జరిగే ప్రజాగర్జనకు లక్షలాదిగా తరలిరావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

కార్పొరేట్ దిగ్గజాలకు తొత్తుగా మారి దేశ సంపదను దోచిపెడుతూ, మతం, కులంపేరుతో ప్రాంతాలు, ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపికి 2024లో జగిజ సార్వత్రిక ఎన్నికలు చివరి ఎన్నికలను, కర్ణాటక ఎన్నికల ఫలితాలతో బిజెపికి పతనం ప్రారంభమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలు, జూలూరుపాడు మండలాల సంయుక్త ప్రజాగర్జన సభ సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ దేశంలో ప్రజలకు రక్షణ లేక ప్రమాదంలో పడ్డారని, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అందుకు సిపిఐ ముందు వరసలో ఉండి ప్రజలను చైతన్యం చేస్తూ బిజేపి హటావ్..దేశ్ కో బచావో అనే నినాదంతో పరిస్థితులను ప్రజలకు వివరించామన్నారు. అవినీతి పరులు, అక్రమార్కులు బిజేపి పాలనలో పెరిగిపోయారని, వారంతా బిజేపి, ఆర్ఎస్ఎస్ శక్తులే అన్నారు. మహిళా రెజిలర్స్ రోడ్డెకి ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి అర్ధమవుతోందన్నారు. దేశ ప్రజలకోసం కాకుండా రేపిస్టులకు, లక్షల కోట్లు ఎగనామం పెట్టే వారికి మోడి సర్కార్ బాసటగా నిలుస్తోందని విమర్శించారు. 40 శాతం అవినీతిలో కూరుకుపోయిన కర్నాటక ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలు గద్దె దింపారని, దేశం మొత్తం ఇదే పరిస్థితి కొనసాగే పరిస్థితులు స్పష్టమవుతున్నాయని , ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని చెప్పారు. రాముని పేరుతో ప్రజలపై హిందుత్వాన్ని రుద్దదామని బిజేపి చూస్తోందని, రాముడంటే అందరికీ భక్తి ఉందని, కానీ ఈ దేశం సర్వమత సమ్మేళం అని చెప్పారు. లౌకిక వాదానికి తూట్లు పొడిస్తే సహించేది లేదని, అందుకు సిపిఐ పెద్దన్నపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గెద్దనెక్కి బిజేపి ఉద్యోగాలు కల్పించక పోగా ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాశారని చెప్పారు. అదాని, అంబానీల జమం చేస్తూ దేశాన్ని కారు చౌకగా కార్పోరేట్ల చేతల్లో పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడి రంగం సిద్ధం చేసిందన్నారు. దేశాన్ని విచ్ఛినకర శక్తుల నుండి కాపాడుకోవాలంటే దేశవ్యాప్తంగా ఉన్న పార్టీలు ప్రజలు ఏకం కావాలని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన తీరు మారాలని, బిజేపి తరహా నియంతపోకడ మానాలని చెప్పారు. ప్రజలు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించాలని సూచించారు. 11 లక్షల ఎకరాల పోడుభూములకు పట్టాలిస్తామని ప్రకటించిన కేసిఆర్ ఇప్పుడు ఆ సంఖ్యన తగ్గించారని, వాస్తవ పరిస్థితిని గ్రహించాలని చెప్పారు. దీనిపై అఖిలపక్ష పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పారు. ఆర్టీసీ, సింగరేణి, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల చట్టాలను అమలు చేయాలనీ, జూనియర్ పంచాయితీ కార్మికులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని, విఓఏల సమస్యలను పరిష్కరించారని, అందరికీ న్యాయం జరిగేలా ప్రజాపాలన సాగించాలని కోరారు. కర్నాటక ఎన్నికలతో మార్పు మొదలైందని, ఇదేబాటలలో నడిచేందుకు దేశప్రజలు సిద్ధంగా వున్నారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో బిజేపిని తరమికొట్టేందుకు సిపిఐ కంకణం కట్టుకుందని, అందుకు దేనికైనా సిద్ధమే అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా గత నెల్లో నిర్వహించిన ప్రజాచైతన్య యాత్ర ఎంతో ఉత్సాహ భరితంగా సాగిందని, మండుటెండను సైతం లెక్కపెట్టకుండా బిజేపి అవినీతి, అక్రమాలపై ప్రజాక్షేత్రంలో ఎండగట్టడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. జూన్ 4వ తేదిన ప్రజాగర్జన పేరిట కొత్తగూడెం కేంద్రంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని, లక్ష మందిని కదిలించేందుకు పార్టీ శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, అజీజ్ పాషా పాటు చాడా వెంకటరెడ్డి, గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాసరావు తదితరులు హాజరవుతున్నారని, ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతీ కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, వై. శ్రీనివాసరెడ్డి, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మండలాలు, పట్టణాల కార్యదర్శులు వి.పూర్ణచందర్ రావు, భూక్య దస్రు, వాసి రెడ్డి మురళి, బొర్రా కేశవరావు, ఊకే నారాయణ, జిల్లా సమితి సభ్యుల కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, వట్టికొండ మల్లికార్జున్ రావు, దమ్మాలపాటి శేషయ్య, కుమారి హన్మంతరావు, జి.వీరాస్వామి, జి.రామనాథం, గెడ్డాడు నగేష్, ఉప్పుశెట్టి రాహుల్, వి.పద్మజ, కె.రత్నకుమారి, దీటి లక్ష్మీపతి, ఏం.ధనలక్ష్మి, వాగబోయిన రమేష్, జక్కుల రాములు, జడ శ్రీను, మునిగడప వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థలు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.







## నిరుద్యోగులకు బాసటగా
# డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్

- ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు నెలల నుంచి గ్రంథాలయంలో ఉచిత భోజన పంపిణి
- నిరుద్యోగ యువతీ,యువకులకు తోడుగా డా.గడల
- ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు

**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.శ్రీనివాసరావు గడల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రూప్ 1,2, గ్రూప్ 4, యస్.ఐ., కానిస్టేబుల్, బ్యాంకింగ్, గురుకులాలలో, ఇతర ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులు 200 మందికి ఉచిత భోజన ఏర్పాటు చేసినారు. దీనితో పాటు, 6 నెలలు ఉచిత ఇంటర్ నెట్ వై.ఫై.కనెక్షన్,వీక్లీ గ్రాండ్ టెస్ట్, ఏర్పాటు చేసి,నిరుద్యోగ యువతకు ఎంతో చేయుతనిచ్చారని ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు తెలిపినారు. ఈ కార్యక్రమం నిరంతరం ఈ నాలుగు నెలలు సాగుటకు సహకరించిన ట్రస్ట్ సభ్యులందరికీ కృతగ్నతలు తెలిపినారు.మరియు నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని జీవితంలో స్థిరపడి, అందరికీ ఆదర్శప్రాయంగా,మన పక్క వారికి సహాయం చేసే సేవా గుణం కలిగి ఉండాలని కోరినారు.

## జూన్ 3న కోర్టు క్యాంటీన్ ప్రారంభం
### నిర్ణయించిన బార్ అసోసియేషన్

**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్మాణం చివరి దశలో ఉన్న న్యాయవాదుల క్యాంటీన్ ను జూన్ 3వ తేదీన ప్రారంభించాలని బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానించింది. శుక్రవారం ఉదయం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమీటీ సమావేశంలో క్యాంటీన్ విషయమై పలు నిర్ణయాలు చేశారు. క్యాంటిన్ నిర్వహించటానికి ముందుకు వచ్చే వారి వద్ద నుండి, క్యాంటీన్ ధరావత్తు, నెలవారీ నిర్వహణా ఖర్చులు, ధరల పట్టిక, తదితర వివరాలు సీల్డ్ కవర్లలో ప్రతిపాదనలను ఈ నెల 20 నుండి 23 వరకు ఆహ్వానించాలని కమిటీ నిర్ణయించింది. క్యాంటీన్ నిర్వహణ ప్రతిపాదనల నమూనా బార్ అసోసియెషన్ కోశాధికారి సాహు సంతోష్ లాల్ నుంచి పొందవచ్చునని రమేష్ కుమార్ మక్కడ్ తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సాహు సంతోష్ లాల్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాసా యుగంధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జి.వి. హరిప్రసాద్, జి.కె.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయ సాధనకు
# పునరంకితమవుదాం

- సుందరయ్య స్ఫూర్తితో వర్గ. సామాజిక ఉద్యమాలను బలోపేతం చేద్దాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య
- మంచికంటి భవన్‌లో సుందరయ్య 38వ వర్ధంతి సభ
- సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన నాయకులు



**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

సుందరయ్య ఆశయ సాధనకై కమ్యూనిస్టు కార్యకర్తలు పునరంకిమవ్వాలని అయన స్ఫూర్తితో వర్గ, సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి భవన్‌లో దక్షణ భారత ఉద్యమ నిర్మాత సిపిఎం మొదటి ప్రధాన కార్యదర్శి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ నిర్వహించటం జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి ఎస్ వీరయ్య పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లడుతూ కమ్యూనిస్టు పార్టీలో అతివాద మితవాద దుందుడుకు వాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీని ఐక్యంగా నడిపించడానికి కా? సుందరయ్య విశేషమైన కృషి చేశారని ఆ క్రమంలోనే సిపిఎం ఏర్పాటుకు ప్రధాన పాత్ర పోషించారని ఆయన అన్నారు. తన యావత్తు జీవితాన్ని ప్రజలకు కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన ధన్య జీవి అని కొనియాడారు. పిల్లలను కంటే స్వార్ధం పెరిగి ప్రజాసేవకు దూరమవుతామని భావించి పిల్లలను కూడా కనకుండా ప్రజలనే తమ పిల్లలుగా భావించి కడదాక ప్రజాసేవకే అంకితమైన గొప్ప యోధుడని అని కొనియాడారు. కమ్యూనిస్టులంటే కేవలం పోరాటాలు మాత్రమే చేసేవారిగా కాకుండా సామాజిక సేవలోను ముందుండాలని బందర్ కాలువ తవ్వకంలోను దళితులకు మంచినీరు అందించడం కోసం ఊరు ఉమ్మడి భావులు తీయించడం, అసలు ధరకే దళితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం వంటి వాటిని ఆచరణాత్మకంగా చూపించారని, అంటరాని తనానికి



వ్యతిరేకంగా దళితులను ఆలయ ప్రవేశం చేయించడం, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి సామాజిక ఉద్యమాలకు సైతం సుందరయ్య ఊపిరి పోసాడని అన్నారు. వెట్టి నుండి విముక్తి కొరకు సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి భూ స్వామ్య దోపిడి నుండి కౌలు రైతులు, కూలీలను విముక్తి చేసిన చరిత్ర సుందరయ్య ది అని అన్నారు. ఎమ్మెల్యే . యంపి పదవులు అలంకార ప్రాయాలు కాదని అవి ప్రజా సమస్యలై పరిష్కార వేదికలని వివిధ సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంట్లలో ఆయన లెవనెత్తిన అంశాలు నిదర్శనంగా నిలిచియాని ఇతర పార్లమెంట్ సభ్యులందరూ అమోదించేలా తన వివరణ ఉండేదని అన్నారు. పార్లమెంట్కు సైకిల్ మీద వెళ్లడం, తన యావదాస్తిని ప్రజలకు దానం చేసి సాధారణంగా జీవిచండం వంటి ఆదర్శాన్ని నేటి తరం పునికిపుచ్చుకోవాలని సుందరయ్య కలలు కన్న సమసమాజ స్థాపన లక్ష్యానికి నేటి తరం కమ్యూనిస్టు కార్యకర్తలు పునరంకిమవ్వాలని అదే సుందరయ్యకిచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటి సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, నాయకులు బి. వీరభద్రం, యు నాగేశ్వరరావు, డి వీరన్న, సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్, నవీన్ కొట్టె, వై వెంకటేశ్వర్లు, పూజ, శైలజ, భవ్య, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టాలి

- బీసీలకు 60 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ
- బీఎస్పీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

దేశ జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని హేమచంద్ర పురంలో బీసీల కులగణన చేపట్టాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిం చారు.

ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ.. బీసీ కులగణన చేపట్టకుండా బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి బీసీలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.బిజేపి బీసీల వ్యతిరేకి అని నిరూపించుకొంటుందని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 60 సీట్లు ఇస్తామని బీఎస్పీ ముందే ప్రకటించిందని గుర్తుచేశారు.బీసీల రిజర్వేషన్ల కోసం,బీసీ కులగణన కోసం చిత్తశుద్ధితో పోరాడుతున్న ఏకైక బిఎస్పీ అన్నారు.ఈరోజున అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్నాయంటే దానికి కారణం బీఎస్పీ అన్ని ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణాల వారికి టిక్కెట్లు ఇవ్వగా బీఎస్పీ మాత్రమే బీసీ వర్గానికి టికెట్ ఇచ్చిందని గుర్తుచేశారు.బీసీ ప్రధాని అని చెప్పుకునే బిజేపి నాయకులు బీసీల మీద అంత ప్రేమ ఉంటే ప్రధాని మోదీ ఇంటి ముందు ధర్నా చేసైనా సరే బీసీల కులగణన చేపట్టి తీరాలని అప్పుడు మాత్రమే బీసిలకు న్యాయం చేసిన వారు అవుతారని హితవు పలికారు.బీసీ రిజర్వేషన్లు పెంచాలని,బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,గుడివాడ రాజేందర్, దేబెంధుల పవన్ కళ్యాణ్,కొత్తపల్లి శ్రీను,బూసిపోగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య పనులు నిరంతరం

# ముమ్మరంగా సాగాలి

- రోడ్డుకు ఇరువైపులా పెరుగుతున్న పిచ్చి మొక్కలను తొలగించాలి
- రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- కమిషనర్‌తో కలిసి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను తనిఖీ చేసిన చైర్‌పర్సన్



**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగాలని, రోడ్డుకు ఇరువైపులా పెరుగుతున్న పిచ్చి మొక్కలను తొలగించాలని, రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం 6వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ రఘు తనిఖీ చేశారు. వార్డులలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగాలని, సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలలో ముందుగా పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా పెరుగుతున్న పిచ్చి మొక్కలను, పేరుకుపోయిన పెద్ద పెద్ద మురికి కాలువలలో మట్టిని, వ్యర్థాలను తొలగించి రానున్న వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచనలు చేశారు.








## ఏరియా వర్క్‌షాప్ ఆకస్మిక తనిఖీ

### తనిఖీ చేసిన డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ

**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం ఏరియా వర్క్ షాప్‌ను, ఆర్‌సిహెచ్‌పిని సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ ఏరియా వర్క్ షాప్, ఆర్‌సిహెచ్‌పి నందు యంత్రాల పని తీరును, యంత్రాల మరమ్మతులను చేసే విధానాలను పరిశీలించి సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు సలహాలను సూచనలను తెలియచేశారు. అదే విధముగా వర్క్‌షాప్‌నకు వచ్చే యంత్రాలను, బ్రేక్ డౌన్ సమయంలో త్వరగతిన మరమ్మతులను చేసి బొగ్గు ఉత్పత్తి, రవాణాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా పూర్తి చేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి కి తోడ్పడలాని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనా రాయణ, ఎస్ఓటుజిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామి రెడ్డి, ఎస్ఈ(ఈ అండ్ ఎం) ఏరియా వర్క్ షాప్ శ్రీకాంత్, ఇంజనీర్ ఉపేందర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

### ఏజెంట్ రవీందర్‌ని కలసిన టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్

**శామ్, మే19(కెరటం ప్రతినిధి)**

గత కొద్దిరోజులుగా రుద్రంపూర్, గౌతంపూర్ కాలనిలో నీటి సమస్య తో కాలనీ వాసులు ఇబ్బందులు పటు తున్నారని, కాలనిలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అండర్ గ్రౌండ్ ఏజెంట్ బూర రవీందర్‌ని టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య కలసి నీటి సమస్య పై చర్చించారు. కాలనీలో రెండు మూడు రోజులకు ఒక సారి మంచినీటి సరఫరా చేస్తున్నారని, దీనివలన కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయమై ఏజెంట్ రవీందర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఏజెంట్ సంబందించిన అధికారులతో రిపోర్ట్ అడిగి తెలుసుకోవడం జరిగినది. రుద్రంపూర్, గౌతంపూర్ కాలనీ వాసుల నీటి సమస్యను శాశ్వతంగా తీర్చడానికి మాయాబజార్ దగ్గరలో జీడిమామిడి తోటలో రెండు బోర్లు వేయించడం జరిగినదని, వాటిలో సబ్ మెర్సిబుల్ పుంపులను త్వరలో దింపడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, అదేవిదంగా 5బి బోర్ హెూల్ వద్ద వున్న బోర్ హెూల్ లో రిపేర్‌లో వున్న పుంపును రిపేర్ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో ఆ పంపును దింపుతామని తెలిపారు. ఈ పనులు పూర్తి అవుతే కాలనిలో మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని తెలియపర్చడం జరిగినది. ఈ కార్యక్రమం టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, శంకర్ బాబు,సర్వేయర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.